రామసేవలో నేనుసైతం



జడ్చర్ల టౌన్‌: అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంనగర్‌ కాలనిలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఓ వానరం ప్రత్యక్షమైంది. కాలనీవాసులు శ్రీరాముడి చిత్రపటం ఏర్పాటు చేసి పూజాకార్యక్రమాలు నిర్వహించగా వానరం వచ్చి పూజల్లో పాల్గొంది. చాలాసేపు సీతారాముల పటం వద్దే ఉండి స్వామికి సమర్పించిన పండ్లను తీసుకుని ఆరగించి ప్రాణప్రతిష్ఠ సమయం ముగిశాక వెళ్లిపోయింది. దీంతో కాలనీవాసులు ఆ హనుమంతుడే వానరరూపంలో పూజకు వచ్చారని మురిసిపోయారు.



జిల్లా కేంద్రంలోని పాతగంజ్‌లో వేడుకలు



పూజల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



హారతి ఇస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌



పూజల్లో బీజేపీ నేత శాంతికుమార్‌

అందరి బంధువయా.. అయోధ్య రామయ్య

సాక్షినెట్‌వర్క్‌: జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీలు, మండలకేంద్రాలు, గ్రామాల్లో రామనామస్మరణ మార్మోగింది. అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠాపనను పురస్కరించుకుని వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఊరేగింపులు, శ్రీరాముడి కల్యాణోత్సవం, ప్రత్యేకపూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు కనులపండువగా సాగాయి. ఆయా చోట్ల అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. వేడుకల్లో ఎమ్మెల్యేలు, మాజీమంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆయా చోట్ల సామూహికంగా బాలరాముడి ప్రతిష్ఠోత్సవాన్ని భారీ స్క్రీన్‌లపై తిలకించారు.

మనిషిలో భక్తి.. గ్రామంలో గుడి ఉంటే సమాజం బాగుంటుందని మహబూబ్‌నగర్‌ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని పాతగంజ్‌తో పాటు పలు చోట్ల నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు.

శ్రీరాముడు అందరికీ ఆదర్శప్రాయుడని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాతగంజ్‌లో నిర్వహించిన సీతారాముల వారి పట్టాభిషేకం, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మోనప్పగుట్ట, పాన్‌చౌరస్తా, టీడీగుట్ట, గొలివీధి, కాశికాపుడి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాముడి పూజల్లో అలాగే వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

500ఏళ్ల తర్వాత కోట్లాది మంది హిందువుల కళ సహకారం అయ్యిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. సింహగిరి, కొత్త గంజ్‌ లక్ష్మీనర్సింహ్మా స్వామి ఆలయం, దేవరకద్ర పట్టణంలోని ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం తదితర చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. బీజేపీ నేతలు ఏపీ మిథున్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రవీణ్‌, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్దర్పల్లిలో ఏపీ మిథున్‌రెడ్డి, రఘురాంగౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు.

నవాబుపేటలో మార్కెట్‌ మాజీ చైర్మన్‌ నర్సింహచారీ తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్‌ పరిధిలో వేడుకలు వైభవంగా సాగాయి. సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి తదితరులు రంగారెడ్డిగూడలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాములుగౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట పరిధిలోని కురుమూర్తి, అప్పంపల్లి, ఉంద్యాల, పరిధిపురం తదితర అన్ని గ్రామాల్లో వేడుకలు జరిగాయి.

మిడ్జిల్‌ పరిధిలో అన్ని ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు. మధుసూధన్‌మూర్తి, రాజేశ్వర్‌, శంకర్‌, తిరుపతి, అశోక్‌, రమేష్‌, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని గ్రామాల్లో ఆలయాల వద్ద శ్రీరామునికి ప్రత్యేక పూజలు చేశారు.

భూత్పూర్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాలల్లోని ఆంజనేయస్వామి, శివాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మున్సిపల్‌ చైర్మన్‌ బస్వరాజ్‌ గౌడ్‌, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మహ్మద్‌ సాధిక్‌ తదితరులు పాల్గొన్నారు.

గండేడ్‌ పరిధిలోని వెన్నాచేడ్‌, గండేడ్‌, కొంరెడ్డిపల్లి, పగిడ్యాల్‌, లింగాయిపల్లి, రంగారెడ్డిపల్లి, సల్కర్‌పేట్‌, జిన్నారం, పెద్దవార్వాల్‌, సాలార్‌నగర్‌ తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమాలు కొనసాగాయి.



భూత్పూర్‌లో..



వెన్నాచేడ్‌లో..



నవాబుపేటలో ..



జడ్చర్లలో చిన్నారుల వేషధారణలు



దేవరకద్రలో కల్యాణోత్సవం



మిడ్జిల్‌లో..



రంగారెడ్డిగూడలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పూజలు



దేవరకద్రలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న డీకే అరుణ



చౌదర్‌పల్లిలో పల్లకీసేవలో పాల్గొన్న మిథున్‌రెడ్డి తదితరులు



జైనల్లీపూర్‌లో..



రాచాలలో..



చిన్నచింతకుంటలో..



గాధిర్యాల్‌లో..



జిల్లాకేంద్రంలో భక్తితో నమస్కరిస్తున్న యువతులు

క్లుప్తంగా

విగ్రహావిష్కరణ



బాలానగర్‌: ఛత్రపతి శివాజీ మహారాజ్‌ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం మోతీఘణాపూర్‌లో కనులపండువగా సాగింది. ఛత్రపతి యూత్‌ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌ మాలతి, పెద్దలు ప్రతాప్‌రెడ్డి, యాదగిరి రెడ్డి, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ద్విచక్రవాహనాలతో ఊరేగింపు చేపట్టారు.

దుస్తుల వితరణ



కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని శ్రీఆది ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం పంచాయతీ కార్మికులకు వింజామూర్‌ మాజీ సర్పంచ్‌ కుమ్మరిరాములు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఐ విజయ్‌భాస్కర్‌ పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్టాపన

హన్వాడ: గుడి మల్కాపూర్‌లో సోమవారం ఆంజనేయస్వామి ధ్వజస్తంభం, పోచమ్మ అమ్మవారు, బొడ్రాయిల ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. సర్పంచ్‌ బాలగౌడ్‌, మాజీ సర్పంచ్‌ ఇందు, నాయకులు రాజు, లోక్‌నాథ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హన్మంతురెడ్డి, యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్థలపరిశీలన

హన్వాడ: బహుజన వీరుడు పండగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు మండలకేంద్రంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం స్థల పరిశీలన చేశారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకుంటానని విగ్రహ కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. వి. కృష్ణయ్య, వి.మహేందర్‌, కిందింటి కిరణ్‌, మోరశ్రీను, కేశవులు, నరేందర్‌, రాములు, శేఖర్‌, శివ తదితరులు పాల్గొన్నారు. కాగా గతంలో పల్లెమోని కాలనీలో విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన స్థానిక సర్పంచ్‌ తనయుడిని పలు రాజకీయ కారణాలతో కొందరు అడ్డుకుని రాత్రికిరాత్రే దిమ్మెను కూల్చిన సంగతి విధితమే.

చుక్కలతో 'రామయ్య'



అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ బిందు(చుక్కల) చిత్రకారుడు గిన్నె వెంకటేశ్వర్లు సాగర్‌ చుక్కలతో బాల రాముడి చిత్రాన్ని వేశారు. అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని రోటరింగ్‌ పెన్‌(పర్మనెంట్‌ కలర్‌ మార్కర్స్‌)తో లక్షలాది పెడుతూ చిత్రాన్ని అందంగా తీర్చిదిద్దారు. ఆయన ప్రస్తుతం తిరుపతిలోని టీటీడీ సంప్రదాయ శిల్ప కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. గతంలో అనేక చిత్రాలను చుక్కలతో వేసి జాతీయ స్థాయిలో తొలి చుక్కల చిత్రకారుడిగా గుర్తింపు పొందారు. అనేక అవార్డులను అందుకున్నారు.

విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులతో అసోసియేషన్‌ ప్రతినిధులు

మహబూబ్‌నగర్‌ క్రీడలు: హైదరాబాద్‌లో ఈనెల 20, 21 తేదీల్లో జరిగిన ఖేలో ఇండియా మహిళల కిక్‌బాక్సింగ్‌ పోటీల్లో ఆర్‌కే స్పోర్ట్స్‌ మార్షల్‌ ఆర్ట్స్‌ అకాడమీ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించారు. వీరిలో వివిధ విభాగాల్లో సత్తాచాటిన యామిని నాయుడు, వర్షిని, కావ్యశ్రీ, సారిక, నవ్య, సాయిసృజన ఉన్నారు. వీరిని జిల్లా స్పోర్ట్స్‌ కిక్‌బాక్సింగ్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు కె.రవికుమార్‌, కిక్‌బాక్సింగ్‌ అసోసియేషన్‌ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్‌ తదితరులు సోమవారం అభినందించారు.

చెక్కు అందజేత

భూత్పూర్‌: మున్సిపాలిటీలోని అమిస్తాపూర్‌కి చెందిన మహమూద్‌ పాష కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జి. మధుసుదన్‌రెడ్డి రూ.2లక్షల విలువ గల ఎల్‌ఓసీ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పట్టణ శాఖ అధ్యక్షుడు లిక్కి నవీన్‌ గౌడ్‌, నరేందర్‌, పవన్‌కుమార్‌, మన్నన్‌, ఆఫ్రోజ్‌, ముస్తాఖ్‌ తదితరులు ఉన్నారు.

అధ్యాపకుడికి డాక్టరేట్‌ ప్రదానం



మహబూబ్‌నగర్‌ ఎడ్యుకేషన్‌: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న వెంకటేష్‌ పీయూ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌ నుంచి డాక్టరేట్‌ను అందుకున్నారు. ఆయన 'సింథసిస్‌ క్యారెక్టరైజేషన్‌ ఫోటో క్యాటలేటర్‌ అండ్‌ ఫోరో మెట్రిక్‌ సెన్సింగ్‌ స్టడీస్‌ ఆఫ్‌ జీ–సీ3ఎన్‌4 సపోర్టెడ్‌ మెటల్‌ ఆక్సైడ్‌ నానో పార్టికల్స్‌' అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈమేరకు సోమవారం ఓయూ ప్రొఫెసర్‌ విజయలక్ష్మీ వైవాలో పరిశోధన అంశాలను వివరించారు. అనంతరం డాక్టరేట్‌ను అందజేశారు. వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్‌, రిజిస్ట్రార్‌ గిరిజ, హెచ్‌ఓడీ చంద్రకిరణ్‌, కంట్రోలర్‌ రాజ్‌కుమార్‌లు అభినందించారు.

క్రీడాస్ఫూర్తి అలవరుచుకోవాలి



బాలానగర్‌: యువకులు క్రీడాస్ఫూర్తి అలవరుచుకోవాలని హైదరాబాద్‌ క్రికెట్‌ రంజీ కోచ్‌ జయనంద్‌ పటేల్‌ పేర్కొన్నారు. ఉడిత్యాలలో యూపీఎల్‌ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్‌ మల్లేష్‌ యాదవ్‌, శంకర్‌నాయక్‌, ప్రదీప్‌ గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉర్సు

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలో హజ్రత్‌ అబ్దుల్‌ మొఖ్తదీర్‌ బాబా దర్గా వద్ద మంగళవారం ఉర్సు వేడుకలు జరగనున్నాయి. నిర్వాహకుడు సయ్యద్‌ బాబా మాట్లాడుతూ సాయంత్రం గంధాన్ని ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకెళ్లి పాతేహాలు, ప్రార్థనలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ద్విచక్రవాహనాలు ఢీ : ముగ్గురికి గాయాలు

చిన్నచింతకుంట: ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురు గాయపడిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. చిన్నచింతకుంటకి చెందిన శ్రీనివాసులు, కృష్ణయ్య ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పెద్ద వడ్డేమాన్‌కి చెందిన మహేందర్‌ గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలం నుంచి పచ్చి గడ్డి మోపు బైక్‌పై ఉంచుకొని రోడ్డు ఎక్కుతున్నాడు. ఈక్రమంలో రెండు వాహనాలు ఢీకొన్నాయి. దీంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యంకోసం శ్రీనివాసులు, కృష్ణయ్యలను హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

సేవాలాల్‌ జయంతి అధికారికంగా నిర్వహించాలి

నవాబుపేట: సంత్‌సేవాలాల్‌ జయంతిని ఫిబ్రవరి 15న అధికారింగా నిర్వహించాలని గిరిజన నాయకులు లింబ్యానాయక్‌, చందర్‌నాయక్‌ కోరారు. సోమవారం మండల కేంద్రంలో కార్యక్రమంలో మాట్లాడారు. ఆ రోజున సెలవు ప్రకటించాలని అన్నారు. జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా లింబ్యానాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శంకర్‌నాయక్‌, రాములునాయక్‌, సేవ్యా, రాజు, నర్సింహనాయక్‌, తరుణ్‌, బాబు నాయక్‌ తదితరులు ఉన్నారు.

అధ్యక్షుడిగా వెంకటేష్‌

చిన్నచింతకుంట: నియోజకవర్గ యూత్‌ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఎస్‌ వెంకటేష్‌ను కాంగ్రెస్‌ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మండలం యూత్‌ అధ్యక్షుడిగా రంజిత్‌కుమార్‌ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం రాష్ట్ర యూత్‌ అధ్యక్షుడు శివసేన రెడ్డి, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా వారు సంబంధిత పత్రాలు అందుకున్నారు.

కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మహమ్మదాబాద్‌: కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి కోరారు. సోమవారం మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. కార్మికుల కనీసవేతనం రూ. 26వేలు చేయాలన్నారు. ఫిబ్రవరి 16న సకల జనుల సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి వెంకటేశ్‌ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమావేశం

దేవరకద్ర: నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్‌ ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్‌రెడ్డి, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, పార్లమెంట్‌ పరిధిలోని ఎమ్మెల్యేలు హాజరుల అవుతారని తెలిపారు.

అడ్డాకుల: దేవరకద్రలోని మంగళవారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మూసాపేట మండల అధ్యక్షుడు శెట్టిశేఖర్‌, అడ్డాకుల యూత్‌ కాంగ్రెస్‌ మండలాధ్యక్షుడు శరత్‌కుమార్‌రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.

మల్లురవికి సన్మానం

భూత్పూర్‌: ఢిల్లీలో తెలంగాణ అధికార ప్రతినిధిగా నియమితులైన డా. మల్లు రవిని సోమవారం హైదరాబాద్‌లో మండల కాంగ్రెస్‌ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌ గౌడ్‌, మండల ప్రధాన కార్యదర్శి విజయ్‌ గౌడ్‌, పట్టణ మైనార్టీసెల్‌ అధ్యక్షుడు జమీర్‌, నాయకులు పాల్గొన్నారు.

అయోధ్య కరసేవకులకు ఘనసన్మానం



కరసేవకులతో నాయకులు

నవాబుపేట: అయోధ్య మందిర నిర్మాణం కోసం మండలం నుంచి గతంలో కరసేవలో పాల్గొన్న కార్యకర్తలను మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ నర్సింహచారీ, జేకే ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. శ్రీరాముడి నూతన దివ్యమందిరం నమునాను వారికి అందించారు. మాజీ జెడ్పీటీసీ రంగారావు, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ లక్ష్మయ్య, సుధాకర్‌చారీ, నాయకులు సూర్యప్రకాష్‌రావు, రామకృష్ణ, యాదయ్య, కోట్లరాజు, విజయ్‌కుమార్‌, నర్సింహులు గుప్తా, బృంగి రవీందర్‌, నర్సింహులు, శివకుమార్‌, ఆంజనేయులు గుప్తా, నర్సింహగౌడ్‌, త్రినేత్ర ట్రస్ట్‌ సభ్యులు లక్ష్మీనర్సింహచారీ, గీతారాణి తదితరులు ఉన్నారు.

అభివృద్ధిపై దృష్టిసారించాలి



కోయిల్‌కొండ: గ్రామపంచాయతీల అభివృద్ధిపై మండలాధికారులు దృష్టి కేంద్రీకరించాలని ఎంపీడీఓ జయరాములు అన్నారు. సోమవారం మండల పరిషత్‌ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీఓ నజీర్‌హైమద్‌, వ్యవసాయాధికారి రాంపాల్‌ పాల్గొన్నారు.

లక్ష్మీసూక్తగాయత్రి యజ్ఞం

జడ్చర్ల టౌన్‌: పట్టణంలోని భక్తమార్కండేయ దేవాలయంలో సోమవారం శివమాలాధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు విజయ్‌కుమార్‌, కృష్ణయ్యలు పలువురు శివభక్తులకు మాలలు వేసి దీక్షను ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో లక్ష్మీసూక్తగాయత్రి యజ్ఞం నిర్వహించారు. బాలారాముడి ప్రతిష్ఠ పురస్కరించుకుని రామజ్యోతియజ్ఞం చేశారు.



విజ్ఞాన మేళాలో మెరిసిన 'మౌంట్‌బాసిల్‌'



మహబూబ్‌నగర్‌ ఎడ్యుకేషన్‌: మండల పరిధిలోని మౌంట్‌బాసిల్‌ పాఠశాల విద్యార్థులు విజ్ఞాన మేళాలో సత్తా చాటారు. ఈ నెల 20న ప్రభుత్వం ఆన్‌లైన్‌ ద్వారా మేళా నిర్వహించగా ప్రాజెక్టుకు ఇద్దరు, సెమినార్‌కు ఒకరు ఎంపికయ్యారు. వీరిలో సాయిచంద్రశేఖర్‌, వాసవ్‌, అక్షర ఉన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సోమవారం పాఠశాల యాజమాన్యం అభినందించింది. వీరు ఈనెల 23, 24 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నారు.

అసమానతలను ప్రశ్నించడమే నాస్తికత్వం

జెడ్పీసెంటర్‌ (మహబూబ్‌నగర్‌): సాంఘికపరమైన అసమానలతను ప్రశ్నించడమే నాస్తికత్వమని ఆ సమాజం జిల్లా గౌరవ అధ్యక్షుడు మైత్రియాదయ్య అన్నారు. సోమవారం స్థానికంగా సమాజం కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో మాట్లడారు. నాస్తికత్వాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. గుంటూర్‌ జిల్లా మంగళగిరిలో వచ్చేనెల రెండో శనివారం, ఆదివారాల్లో జాతీయ నాస్తిక మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జనార్దన్‌, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్‌, ఉపాధ్యక్షుడు, భక్తరాజు, కార్యదర్శులు భాస్కర్‌, చెన్నయ్య, వెంకటస్వామి, రవికుమార్‌ తదితరులు పాల్గొన్నారు.